

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు 8

## ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### దేవరకద్ర పి.హెచ్.సినీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**దేవరకద్ర, సూర్య న్యూస్:** దేవరకద్ర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.హెచ్.సి) జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ తనిఖీలో పి.హెచ్.సి ఆవరణ పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, గర్భిణీ మహిళల ఆరోగ్య సంరక్షణపై కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను మరింత మెరుగుపర్చాలని ఆమె ఆదేశించారు దేవరకద్ర పి.హెచ్.సినీ ఒక ఆదర్శ ఆరోగ్య కేంద్రం





(మోడల్ పి.హెచ్.సి) గా తీర్చిదిద్దాలని, ఆదేశించారు. గర్భిణీ మహిళలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, హిమో గ్లోబిన్ శాతం, నెలనెలా జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలు అడిగి తెలుసు కున్నారు. హిమోగ్లోబిన్ తగ్గితే వచ్చేస మస్యలను వివరించి, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

మిగతా 2లో

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి

### - రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**అమరచింత, సూర్య న్యూస్:** గాంధీజీకలలు కన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నూతనంగా గెలిచిన ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. గురువారం అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన గ్రామ సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మొరెడ్డి లక్ష్మమ్మలతో పాటు వార్డు మెంబర్లు మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లను, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి నూతన సర్పంచ్ లను కోరారు.



పంచాయితీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధోకా లేదన్నారు. నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అమరచింత మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి

మిగతా 2లో

# రాజకీయ కక్ష సాధింపుతోనే నేషనల్ హెరాల్డ్ కేసు

- సోనియా, రాహుల్ గాంధీల పక్షాన న్యాయ సమ్మతమైన తీర్పు
- ఈడీ, సీబీఐలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటున్న బీజేపీ
- నెహ్రూ ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేస్తే... వాటిని ప్రైవేటీకరణ చేసిన మోడీ
- 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రూ.60లు దాటని పెట్రోల్, డీజిల్.. ఇప్పుడు రూ.వంద దాటింది
- గాంధీజీ లేకపోతే స్వతంత్రం వచ్చేదా? సోనియాగాంధీ ఇవ్వకపోతే తెలంగాణ వచ్చేదా?
- బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు
- పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్. శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మెఘా రెడ్డి





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** రాజకీయ కక్ష సాధింపుతోనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ నేషనల్ హెరాల్డ్ కేసు వేయడం జరిగిందని..కానీ, ఢిల్లీ న్యాయస్థానం న్యాయ సమ్మతమైన తీర్పును ఇవ్వడం భారత న్యాయవ్యవస్థ స్వతంత్రతకు నిదర్శనం అంటూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మెఘా రెడ్డిలు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షుడు శివ సేనా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిన్నా రెడ్డి,ఎమ్మెల్యే. మేఘా రెడ్డిలు పాల్గొన్నారు. అంతకుముందు రాజీవ్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాలీగా బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.అక్కడే బీజేపీ కార్యాలయంలో ఉన్న బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. చిన్నారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను జైల్లో పెట్టడానికి బిజెపి సర్వ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, వాటిని మార్చేందుకు మోడీ, అమిత్ షాలు కుట్ర పన్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సీఎం. రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు.1200మంది విద్యార్థులు ప్రాణత్యాగం చేస్తే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా బిజెపి వక్ర బుద్ధి మార్చుకొని మంచి పరిపాలన అందించాలని వారు హితవు పలికారు.

**దేశం కోసం,ధర్మం కోసం పనిచేసిందికాంగ్రెస్ పార్టీ: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**

స్వతంత్ర ఉద్యమంలో మోడీ, అమిత్ షా చేసిన సేవలు ఎక్కడని? ఈ దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన గాంధీ, నెహ్రూ కుటుంబాలపై తప్పుడు ప్రచారం చేయడం బిజెపి మానుకోవాలని..దేశం కోసం,ధర్మం కోసం పనిచేసింది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డీసీసీ అధ్యక్షులు.శివసేన రెడ్డి అన్నారు.సీబీఐ, ఈడిలను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ గానీ, అక్రమ ఆస్తులు గానీ లేవని, కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి ఇలాంటి కేసులు పెట్టొద్దని హెచ్చరించిందన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని, బీజేపీ ప్రభుత్వమే ఈడీ, సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులతో ప్రజల్లో అపనమ్మకం సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈడీ చర్యల వెనుక బీజేపీ రాజకీయ

మిగతా 2లో

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వార్డు మెంబర్లు మొరెడ్డి సహదేవులు, చుక్క లింగారెడ్డి, గడ్డల సహదేవమ్మ, మున్నెప్ప, శివలింగమ్మ, కుంచెరవి, మొరెడ్డి దామోదర్‌రెడ్డి, నాయకులు మొరెడ్డి వెంకట్ రెడ్డి, మొరెడ్డి ప్రభాకర్, వదిగడ్డ చిన్న వెంకటయ్య, శివన్న, ఆటోశివన్న, నల్లారెడ్డి, రామిరెడ్డి, చుక్కచెన్నారెడ్డి, సుదర్శన్, ఆంజనేయులు, తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, చుక్క సుజాత, చెన్నమ్మ, సత్యమ్మ లు తదితరులు పాల్గొన్నారు.

## మణిగిల్ల, అన్నారం గ్రామాల సర్పంచులకు ఘనంగా సన్మానం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సభ్యులు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందడం పట్ల ట్రస్మా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మణిగిల్ల సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, అన్నారం సర్పంచ్ ఎండి. వహీద్ లు సర్పంచు ఎన్నికల్లో విజయం సాధించటం పట్ల ట్రస్మా అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## సునంద అస్పిటల్‌లో డ్యూయల్ మొబిలిటీ టోటల్ హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీ విజయవంతం



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన 45 సంవత్సరాలు గల మహిళకు డ్యూయల్ మొబిలిటీ టోటల్ హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీ చేయడం జరిగింది.గత ఐదు సంవత్సరాల నుండి తీవ్రమైన తుంటి నొప్పితో బాధపడుతూ,ఒక కాలుకు పోలియో వ్యాధి సోకి సరిగా నడవలేని పరిస్థితి.కాబట్టి తను నడవాలంటే ఇంకో కాలుకు ఖచ్చితముగా హిప్ రిప్లేస్మెంట్ సర్జరీ చేయాల్సిందే. ఈ యొక్క డ్యూయల్ మొబిలిటీ హిప్ రిప్లేస్మెంట్ సర్జరీ వల్ల పేషెంట్ కు చాలా తక్కువ డిస్ లోకేషన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ యొక్క సర్జరీ చేయాలంటే చాలా నైపుణ్యత మరియు నిపుణత కలిగిన సర్జన్ కావాల్సి ఉంటుంది. ఈ సర్జరీ అనంతరం పేషెంట్ కోలుకోవడం జరుగుతుందని డాక్టర్ ప్రసాద్ శెట్టి గారు అన్నారు. దీని ద్వారా ఎన్నో క్లిష్టమైన సర్జరీలను విజయవంతం చేసిన డాక్టర్ ప్రసాద్ శెట్టి మరో మైలు రాయిని చేరుకున్నారు. ఈ యొక్క సర్జరీలో డాక్టర్ ప్రసాద్ శెట్టి, డాక్టర్ దీపిక శెట్టి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో నోబుల్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన




**గద్వాల్ సూర్య న్యూస్ :** ఈనాడు యాజమాన్యం నిర్వహించిన ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా కరెంట్ అఫైర్స్ %డ% జనరల్ నాలెడ్జ్ కు సంబంధించిన క్విజ్ పోటీల్లో నోబుల్ పాఠశాల విద్యార్థులు అత్యద్భుత ప్రదర్శన కనబరచి బహుమతులు గెలుచుకోవడం జరిగింది. ఈ పోటీలో మొదటి బహుమతి హెచ్.లాలిత్య రెడ్డి(10వ తరగతి), రెండవ బహుమతి ఎం.జ్ఞాన్ తేజ్ నాయక్(9వ తరగతి), మూడవ బహుమతి జి.మనోజ్ (9వ తరగతి)లు గెలుపొందారు. విజేతగా నిలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏ.ఓ జయమేడం, సుజాత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు

### - సర్పంచిగా చంద్రశేఖర్, ఉప సర్పంచ్‌గా లిక్కి జమున





**నర్వ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సర్పంచ్ ఎలక్షన్ లో నర్వ మండలంలోని సిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగిన అభ్యర్థి చంద్రశేఖర్ 141 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 20 సంవత్సరాల తర్వాత వీటివల్ల సర్పంచి స్థానం ఎస్సి రిజర్వేషన్ రావటంతో ఈ అవకాశం దక్కింది, ఈ స్థానిక సర్పంచి ఎలక్షన్లో తనకు మద్దతు ఇచ్చిన వారికి, అత్యధిక మెజార్టీతో గెలుపుకు సహకరించిన అహర్నిశలు కృషిచేసిన సిపూరు గ్రామ ప్రజలకు మరియు యువకులకు పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకము ఉండి నన్ను గెలిపించిన గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటూ, పార్టీలకతీతంగా గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేద్దామని, గ్రామ అభివృద్ధికి బాధ్యతగా కృషిచేసి సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామ పెద్దలు మరియు వార్డు మెంబర్లు కలిసి, పొత్తులో భాగంగా డి.ఎస్.పి అభ్యర్థి ఆరవ వాడు మెంబర్ లిక్కి జమున ను ఉప సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఆరవ వార్డు ప్రజలు నాపై నమ్మకం ఉండి నన్ను గెలిపించినందుకు వాళ్లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. నా వార్డు ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చినటువంటి సమస్యలను సర్పంచ్‌తో కలిసి మెలిసి ఉండి వార్డుతో పాటు మొత్తం గ్రామ అభివృద్ధికి బాధ్యతగా కృషిచేసి సమస్యలను పరిష్కారిస్తానని తెలియజేశారు.

## లింగాల మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా నాయకపు వీరాస్వామి



**లింగాల, సూర్య న్యూస్ :** మేజర్ గ్రామ పంచాయతీ అయినా లింగాల 14 వార్డు లలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 8 మంది గెలిచారు. కాంగ్రెస్ మద్దత్తుతో 6 మంది విజయం సాధించారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారులు ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. మెజార్టీ వార్డు స్థానాలు ఎనిమిది మంది గెలవడంతో ఉపసర్పంచ్ బిఆర్ఎస్ కు చెందిన 7 వ వార్డు నుండి గెలుపొందిన నాయకపు వీరస్వామి కి ఉప సర్పంచ్ పదవి వరించింది. సర్పంచ్ గాకాంగ్రెస్ బలపర్చిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య (బుడ్డయ్య) సతీమణి ఈశ్వరమ్మ 30 ఓట్ల స్వల్ప మెజారిటీ తో గెలిచారు. లింగాల మేజర్ గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ బలపర్చున అభ్యర్థులు నవనీత (1 వ వార్డు),ఇరుకు ఎల్లేష్ (2 వ వార్డు ), నల్లగొండ ప్రణయ్ (4 వ వార్డు), రసమళ్ళు రమేష్ (5 వ వార్డు ), నాయాకపు వీరాస్వామి ఉప సర్పంచ్(7 వ వార్డు), పూజారి సునీత (10వ వార్డు ), గుంపల్లి విద్యా వతి (11 వ వార్డు ), ప్యారం చంద్రకళ(14 వ వార్డు )గెలిచారు. కాంగ్రెస్ మద్దతుగా గుత్తి వెంకట్( 3 వ వార్డు ), నేనావత్ వెంకటేష్( 6 వ వార్డు), కాట్రావత్ రాజు( 8 వ వార్డు ),కవిత (9 వ వార్డు),బళ్లారి చంద్రకళ (12 వ వ వార్డు),ప్యారం శైలేశ్వరి (13 వ వార్డు ) గెలుపొందారు. ఈ నెల 22 వ తేదీ న గ్రామ పంచాయతీ పాలక వర్గం కొలువు తీరనుంది.

## పోలీసు అప్రమత్తతతో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల ముగింపు

### - ప్రజాస్వామ్య ప్రక్రియ విజయవంతంగా అమలు: జిల్లా ఎస్పీ



**గద్వాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లాలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలు నామినేషన్ ప్రక్రియ మొదలుకొని చివరి విడత కౌంటింగ్ వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పూర్తిగా శాంతియుతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలు పటిష్టంగా నిలిచాయని ఎస్పీ పేర్కొన్నారు. తీవ్రమైన చలి, కూడా లెక్కచేయకుండా పగలు%-%రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహించిన పోలీసుల అంకితభావం వల్లే ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని అన్నారు. పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు, నిరంతర నిఘాతో చిన్న గొడవకూ తావివ్వకుండా పోలీసులు పరిస్థితిని సమర్థంగా నియంత్రించారని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి, పోలీస్ శాఖకు సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, మీడియా మిత్రులకు, ఇతర శాఖలకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అంగ న్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న గుడ్లు, పోషకాహారం సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ మహిళలకు కలెక్టర్ సూచించారు. అక్కడున్న వైద్య అధికారి (మెడికల్ ఆఫీసర్)తో మాట్లాడి ప్రతి నెల పి.హెచ్‌సీ.లో జరుగుతున్న డెలివరీల సంఖ్య, ప్రతిరోజు ఎంతమంది అవుట్ పేషెంట్లు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తున్నరూ, మందుల కొరత ఎమైనా ఉందా, తదితర వివరాలు అడిగి తెలుసుకన్నారు. తదనంతరం లేబర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు పి. హెచ్.సి. వైద్య అధికారి డా. శరత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష సాధింపుతోనే నేషనల్ హెరాల్డ్ కేసు

(మొదటిపేజీ తరువాయి)

దురాలోచన బయటపడిందన్నారు.ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభం అయిందని,ఇప్పుడు పథకం పేరు మార్చారని అన్నారు.మహాత్మా గాంధీ పేరు తొలగించాలని చూడటం వెనుక బీజేపీ ఆలోచనకు నిదర్శనమని, పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.రాజకీయ ప్రతీకారంతో నిరాధార ఆరోపణలతో బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకత్వాన్ని దెబ్బతీయాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేని మోడీ ప్రభుత్వం అక్రమ కేసులతో ఆయనను అణచివేయాలని చూసిందని ఆరోపించారు. కానీ న్యాయం ఎప్పుడూ సత్యం వైపే ఉంటుందని, ఈ నేషనల్ హెరాల్డ్ కేసు తీర్పే నిదర్శనం అన్నారు. న్యాయం, నిజాయితీ ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ వెంట, కాంగ్రెస్ పార్టీ వెంట యావత్ భారత దేశ ప్రజలంతా ఉంటారని స్పష్టం చేశారు. మోడీ నిరంకుశ పాలనకు త్వరలోనే దేశ ప్రజలంతా గోరి కడతారని శివ సేనా రెడ్డి వ్యాఖ్యనించారు .నెహ్రూ ప్రభుత్వం రంగ సంస్థల ఏర్పాటు చేస్తే.. వాటిని ప్రైవేటీకరణ చేసింది మోడీ అని ఆరోపించారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రూ.60లు దాటని డీజిల్, పెట్రోల్.. మోడీ పాలనలో రూ.100 దాటిందన్నారు. తెలంగాణలో బిజెపి మతకలహాలు సృష్టించడం తప్ప చేసింది ఏమీ లేదని.. గాంధీజీ లేకపోతే స్వతంత్రం వచ్చేదా? సోనియాగాంధీ ఇవ్వకపోతే తెలంగాణ వచ్చేదే అని శివసేన రెడ్డి ప్రశ్నించారు. జైశ్రీరామ్ అనే నినాదాన్ని తీసుకొచ్చింది గాంధీజీ అని, మళ్లీ రామరాజ్యం వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆయన అన్నారు.

***గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు బిజెపి కుట్ర : ఎమ్మెల్యే. మేఘా రెడ్డి***

గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని బిజెపి చూస్తుందని, అది ప్రజలంతా గమనిస్తున్నారని.. రాబోయే రోజుల్లో మోడీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసింది నెహ్రూ అని, వాటిని మోడీ ప్రైవేటీకరణ చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రజల ఆలోచనలు తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని.. ఈడీ,సిఐడిలను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సోనియా, రాహుల్ గాంధీలను జైల్లో పెట్టడానికి బిజెపి ప్రభుత్వం సర్వ ప్రయత్నాలు చేస్తుందని... ఇకనైనా తప్పుడు ఆలోచనలు మాని ప్రజలకు మంచి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్. శ్రీనివాస్ గౌడ్, మాజి మున్సిపల్ వైస్ ఛైర్మన్. కృష్ణ, మాజి జిల్లా అధ్యక్షులు. రాజేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్,తిరుపతయ్య, చీర్ల జనార్ధన్, బ్రహ్మం, పరుశురాం, ధనలక్ష్మి, ఎండి. బాబా, జయ ప్రకాష్ కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా పాలెం వెంకన్న దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు



**బిజినపల్లి సూర్యన్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ప్రత్యేకంగా గోదాదేవి అమ్మవారి ప్రత్యేక పూజలు ,తిరుప్పావై సేవా కాలం, పాశుర పఠనం, మహా మంగళారతి ,ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ తెల్లవారుజామున 5 గంటల నుండి ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు. ఈ ప్రాంత భక్తులు గోదా అమ్మవారి కృపా కటాక్షం పొందుటకు ధనుర్మాస పూజలు నెలరోజుల పాటు చేయుటకు 501 రూపాయి రుసుము చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.వారి పేరిట ప్రతిరోజు పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా వేద ఆశీర్వచనం ఇవ్వనున్నట్లు తెలిపారు. స్వామివారి అమ్మవారి కృపా కటాక్షాలు పొందుటకు ధనుర్మాసం సువర్ణ అవకాశంగా భక్తులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంతి కుమార్, శుక్ల, అరవిందు, ఆలయ సిబ్బంది శివకుమార్ ,బాబయ్య, ఈ ప్రాంత భక్తులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - బిజెపి మండల రూరల్ అధ్యక్షుడు మల్లారెడ్డి



**అమరచింత, సూర్య న్యూస్:** అమరచింత మండలంలోని గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిజెపి మండల రూరల్ అధ్యక్షుడు మల్లారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కిష్టం పల్లి గ్రామంలో బిజెపి మండలా రూరల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బీజేపీ బలోపేతంకై మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతిష్టపరిచి సమస్యలపై ఉద్యమించాలని కోరారు. పంచాయతీ ఎన్నికలలో కిష్టం పల్లి, చంద్ర నాయక్ తండాలలో సర్పంచులను, మండలంలో ఐదు ఉపసర్పంచులను, వార్డు మెంబర్లను గెలిపించిన విధంగా రాబోవు స్థానిక ఎన్నికలలో అఖండ మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించుటకు కార్యకర్తలందరూ ఇప్పటినుంచే కృషి చేయాలని కోరారు. అనంతరం బిజెపి మండల రూరల్ పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు కురువ హరీష్, సీనియర్ నాయకులు బురుజు భీమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ధర్మాపురం శ్రీనివాసులు, చంద్రగట్టు పసుల సురేందర్, వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అవార్డు అందుకున్న గిరిజన యువకుడు

**లింగాల,సూర్య న్యూస్ :** మారుమూల గ్రామానికి చెందిన గిరిజన యువకుడు జాతీయ అవార్డు అందుకున్నాడు. లింగాల మండలం అవుసలికుంట గ్రామానికి చెందిన కార్తీక్ జర్పుల అనే యువకుడు లఘు చిత్రంలో అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. కార్తీక్ జర్పుల అనే యువకుడు జెపి జనాశ నంగరం డైరెక్షన్ లో స్టోరీ, స్క్రీన్ ప్లే చేసి నటించి ఫస్ట్ కిస్ అనే లఘు చిత్రం విడుదల చేశాడు. ఈ చిత్రం మూడు నెలల క్రితం విడుదల కాగా ప్రస్తుతం 1.50 లక్షల మంది ఈ చిత్రాన్ని చూసారు. ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2025 వారు గుర్తించి ఈ నెల 14 వ తేదీన విజయవాడ లో బెస్ట్ షార్ట్ ఫిల్మ్ అవార్డును అందజేశారు. దీంతో గురువారం అవుసలికుంట గ్రామ యువకులు జరుపుల కార్తీక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు బెట్టింగ్ వ్యసనంలో పడిన యువతకు ప్రేమ అనేది ఎలా మార్చి సద్గుణంలో నడవాలో తెలుపుతుంది అని ఈ సినిమా ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు మూడవత్ రవి, మల్లేష్, జి శ్రీను, ఏం బాలు, జె రాజు, ఎన్ శంకర్, ఎల్ మహేష్, కే శంకర్, జె రవి, కే భాష, జె రాజు, కే శ్రీకాంత్, కే మహేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతాం

### - కార్పొరేట్లకు దోచిపెడుతున్న బీజేపీ
### - డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్
### - పాలమూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన




**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతామని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తెలంగాణ చౌరస్తా నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నించగా కార్యాలయ సమీపంలో పోలీసులు భారీకెడ్లు ఏర్పాటు చేశారు. భారీకేడ్డు దాటి కాంగ్రెస్ నాయకులు వెళ్లడానికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం మీడియాతో డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయభ్రాంతులకు చేయడానికి ఈడీ, సీబీఐలను ఇష్టానుసారంగా వాడుకుంటున్నదని విమర్శించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గట్టిగా ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్గాంధీపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ అనేది కేవలం జర్నలిజంకు సంబంధించినదని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పట్ల బీజేపీ అవలంభిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. దేశంలో బీజేపీని భూస్థాపితం చేసేవరకు పోరాడుతామని హెచ్చరించారు. నిరసనలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, మిథున్ రెడ్డి, సీజే బెనహర్, అజ్మత్ ఆలీ, బెక్కరి మధుసూదన్ రెడ్డి ఫయాజ్, ఆవేజ్, రాములు యాదవ్, నాగరాజు, ప్రవీణ్ కుమార్ తో పాటు జిల్లాలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రెటినోపతి వైద్య పరీక్షలు పటిష్టంగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :మధుమేహం వ్యాధిగ్రస్తులకు చేపట్టిన రెటినోపతి వైద్య పరీక్షల కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టర్ తన చాంబర్లో వనపర్తి జిల్లాలో చేపట్టిన రెటినోపతి వైద్య పరీక్షల కార్యక్రమం తీరుతెన్నుల పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన దాదాపు 19500 మంది మధు మేహం వ్యాధిగ్రస్తులకు భవిష్యత్తులో రేటినోపతి వ్యాధి వల్ల దృష్టి కోల్పోకుండా ముందుగానే గుర్తించి వైద్యం అందించే ఉద్దేశ్యంతో నవంబర్ మాసంలో గ్రామాలకు వెళ్లి మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇది వంద పనిడినల్లో లక్ష్యం పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 2238 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 175 మందికి రేటినోపతి లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. వీరిలో (9) మందికి డయాబెటిక్ రేటినోపతి లక్షణాలు తీవ్రంగా ఉండటాన్ని గుర్తించి మెరుగైన వైద్యం కొరకు హైదరాద్ లోని సరోజినీ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. రోగులకు హైదరాబాద్ వెళ్ళడానికి ఇబ్బందులు కలుగుతున్నందున నాగర్ కర్నూల్ జిల్లాలోని తుడుకుర్తి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రితో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఇకనుండి గుర్తించిన రేటినోపతి రోగులను తూడుకుర్తి ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యులు వచ్చినప్పుడు మధుమేహం వ్యాధి ఉన్న ప్రతి ఒక్కరూ రేటినోపతి కంటి వైద్య పరీక్ష చేయించుకునే విధంగా ఆశా, ఎ.ఎన్.యం. లకు బాధ్యత కల్పించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, జిల్లా నోడల్ ఆఫీసర్ డా రియాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బలంగా కాంగ్రెస్ పార్టీ

### - పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సర్పంచుల ఆత్మహత్యలు
### - కాంగ్రెస్ పాలనలో నేడు సుస్థిర అభివృద్ధి

**సూర్య, పెబ్బేరు:**గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ప్రస్తుతం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నిరూపణ అయిందని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారంనంది హిల్స్ లోని తన నివాస కార్యాలయంలో 3వ విడతలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన పెబ్బేరు,శ్రీరంగాపురం, అడ్డాకుల మండలాల్లో సర్పంచ్, ఉపసర్పంచు, వార్డు సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన నీచ రాజకీయాలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన సర్పంచులను వార్డు సభ్యులను పెద్ద ఎత్తున గెలిపించారని ఆయన అన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ ఎత్తున గెలిచారని, మరోపక్క కాంగ్రెస్ పార్టీ తరఫున స్వతంత్రులుగా నిలిచిన అభ్యర్థులకు సైతం అధిక మొత్తంలో ఓట్లు పోలయ్యాయని, ఈ ప్రకారంగా చూసుకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, గ్రామాభివృద్ధికి పాటుబడిన సర్పంచులు ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో అనేక పథకాలు చేపట్టి గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 డిసెంబర్ 2025

# ఇండిపెండెంట్ అభ్యర్థిని కాదు... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని

## - సర్పంచ్ కేతావత్ చంద్రకళ రాజు నాయక్



**కోడేరు, సూర్యన్యూస్:** మండలపరిధిలోని ఎర్రనబావి తండాకు చెందిన సర్పంచ్ కేతావత్ చంద్రకళ రాజు నాయక్ మేము ఇండిపెండెంట్ కు చెందిన వారము కాదు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారమని వారు అన్నారు. గురువారం వారి నివాసం దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్తరామ్మోహన్రావు, మైలారం మాజీ సర్పంచ్ వేణుగోపాలరావు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచామన్నారు. అయితే కొందరు పనిగట్టుకుని తమపై తప్పుడు ప్రచారం చేస్తూ వారు ఇండిపెండెంట్ అభ్యర్థులని ప్రచారం చేయడం సరైనది కాదన్నారు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే అట్టి వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తాము ఎల్లవేళలా మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటే ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఎవరు కూడా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు మెంబర్ రాత్లావత్ లక్ష్మణ్ నాయక్, 7వ వార్డు మెంబర్ కేతావత్ రూప్లి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.సూర్య నాయక్, చంద్రునాయక్ లు పాల్గొన్నారు.

# కోయిలకొండ ఉపసర్పంచ్‌గా డి.తిరుపతి గౌడ్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండల కేంద్రమైన కోయిల కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్‌గా డి.తిరుపతి గౌడ్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ మాట్లాడుతూ వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో నేను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ సుజాత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రం తేజ గౌడ్, డి.నారాయణ గౌడ్,జగన్ గౌడ్, ఆజెలి, వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ : బీజేపీ ఆఫీస్ ముందు చేపట్టిన ధర్నాతో హైటెన్షన్





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ చేపట్టిన బీజేపీ కార్యాలయ%శీ% ముందు జరిగిన ధర్నా హైటెన్షన్ కు దారి తీసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను ఈడీ కేసులతో కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని బీజేపీ కార్యాలయాల ముందు ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు ధర్నాలు నిర్వహించేందుకు సిద్ధం కాగా, జిల్లా కేంద్రంలోని పలు చోట్ల టెన్షన్ వాతావరణం ఏర్పడింది. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయ ఆవరణలో బీజేపీ నాయకులు కూర్చొని నినాదాలు చేశారు. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్య పోటాపోటీ నినాదాలు హాట్ టాపిక్?గా మారాయి. ముందుగానే తెలుసుకున్న పోలీస్ శాఖ అప్రమత్తత చర్యల వల్ల ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటుచేసుకోలేదు.

# డిసెంబర్ 21న జాతీయ లోక్-అదాలత్ రాజీ మార్గమే రాజ మార్గం : జిల్లా ఎస్పీ



**గద్వాల్ సూర్య న్యూస్ :** రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు ముందుకు వచ్చి రాజీ చేసుకుని, న్యాయపరమైన ఇబ్బందుల నుంచి విముక్తి పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల డిసెంబర్ 21 (ఆదివారం) న నిర్వహించనున్న జాతీయ లోక్-అదాలత్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన తప్పుల వల్ల అనవసరంగా కేసులు పెరిగి, వ్యక్తుల జీవితాలు మరియు కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని తెలిపారు. ఇలాంటి సమస్యలకు లోక్-అదాలత్ ఒక సమర్థవంతమైన పరిష్కార వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదు అయి, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న, రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న కేసులలో ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకు వచ్చి రాజీ చేసుకోవాలని సూచించారు. జాతీయ లోక్-అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక జీవితం సంబంధిత వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, విద్యుత్ చౌర్యం వంటి కేసుల్లో ఇరువర్గాల మధ్య రాజీకి అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. లోక్-అదాలత్ ద్వారా కేసులు సత్వరంగా పరిష్కారమై, సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, ఎక్కువ సంఖ్యలో కేసులు లోక్-అదాలత్ ద్వారా పరిష్కారమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు.

# రక్తదానంతో ప్రాణ దానం - సంగాల అయ్యప్ప రెడ్డి

## - ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు



**గద్వాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యప్ప రెడ్డి సొసైటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకు నందు రక్త యూనిట్ల కొరత ఉందని సమాచారం అందడంతో గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకు సహకారంతో అత్యవసర స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. రక్త నేత్ర అవయవ దానాల పై ప్రజలు అపోహలు విడనాడాలని అయ్యప్ప రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ ఎం.డి.తాహేర్,కోశాధికారి ధనలక్ష్మి, ఇసి మెంబర్లు అక్బర్ బాషా,రవి,అప్సర్ భాష,పెదొట్టి నల్లారెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, సుధాకర్,డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ మోహన్ రావు,కరాటే శ్రీహరి, డిటిఎఫ్ ప్రభాకర్, అతికూర్ రెహమాన్, ధరూర్ రవి, మహేష్ నాయుడు,రాకేష్, రాజు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వచ్చేనెల 2నుంచి మైసమ్మ బ్రహ్మోత్సవాలు

## - పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కాకర్లపహాడ్ విలసిల్లిన శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు (జాతర)వచ్చే నెల 2వ,తేదీ నుండి 6వ,తేదీ వరకు జరగనున్నాయి.గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అమ్మవారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిం చాలని, బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఈఓ నరసింహులు మాట్లాడుతూ వచ్చేనెల 2వ, తేదీనఅమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ, గణపతి పూజ, కలశస్థాపన, ధ్వజరోహణము, అంకురార్పణము. 3వ, తేదీన అమ్మవారికి అభిషేకము అలంకారము. 4వ,తేదీన అమ్మవారికి కవచధారణము. 5వ, తేదీన ఋత్విక్ వర్ణము, మంటప మండల దేవతస్థాపనము, పుణ్యాహవా చనము, అగ్ని స్థాపనము, చండిహెూమం. 6వ, తేదీన తెల్లవారుజామున రథోత్సవం(తేరు), సాయంత్రం అమ్మవారికి బండ్లు, బోనాలు తిరుగుట నిర్వహించడం జరుగుతుందని. అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు నర్సింలు, మల్లేష్, రామస్వామి, మేగ్యనాయక్, గ్రామ పెద్దలు మైనుద్దీన్, నారాయణరెడ్డి, వీరాంజనేయులు, బక్క బాలయ్య, గోపాల్, పెంటయ్య, ఆనంద్, ఆలయ సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే తీరుపై మండిపడిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్యన్యూస్:** గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని పై ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని చెప్పడంపై బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని ఎమ్మెల్యే చెప్పుకోవడం సిగ్గుచేటు అని బాసు హనుమంతు నాయుడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గత సెప్టెంబర్ నెలలో కేటీఆర్ గద్వాల్ పర్యటనకు వచ్చినప్పుడు సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు?. అదేవిధంగా మొన్న జరిగిన స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీ ఫోటో పెట్టుకొని గ్రామాలలో ప్రచారం చేసి,గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ సర్పంచులు అనిపించుకుని,ఈరోజు నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని ఎమ్మెల్యే నిమిషానికి ఓ మాట మారుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటే పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు,సభలకు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు? ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో కూడా ప్రజలకు తెలియకపోవడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. సాంకేతికతను అడ్డుపెట్టుకుని వారిని తాత్కాలికంగా కాపాడినా ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,మోనేష్, శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,జాంపల్లి భరత్ సింహారెడ్డి, అంజి, రజినీబాబు,గంగాధర్, గోవర్ధన్,చిన్న యాదవ్,రాజు,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**దేవరకద్ర, సూర్యన్యూస్:** దేవరకద్ర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)ను జిల్లాకలెక్టర్ విజయేందిర బోయి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అక్షయపాత్ర పథకం ద్వారా అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ భోజనంరుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారి చదువు గురించి తెలుసుకున్నారు. ఏవైనా సబ్జెక్టుల్లో ఇబ్బందులు ఉన్నాయా, సాయంత్రం స్నాక్స్ అందుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో జరిగిన చర్చలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా పాఠశాల ప్రహరీ, సైన్స్ ల్యాబ్ సదుపాయాలు లేవని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో గెలుపొందిన బిజెపి తోపాటు మిత్రపక్షాల సర్పంచులకు ప్రత్యేక అభినందనలు

### -కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలోని కొల్లూరు కొత్తపల్లి లక్ష్యంపల్లి, మద్దుం పూర్, పెద్ద జట్రం బిజ్వార్ జబలాపూర్ మాధ్వార్ కాట్రేపల్లి మదనపల్లి సామాన్‌పల్లితోపాటు బిజెపి అదేవిధంగా బిజెపితో పొత్తు కలిపి ఉన్న పార్టీలతో కలిపి గెలిపించిన పంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాలమూరు పా ర్లమెంటు సభ్యురాలు అరుణమ్మ పిలుపునందుకొని గెలిపించుకున్నందుకు ఎంపీ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వా నిధుల సద్వినియోగం కొరకు వారందరూ పాటుపడాలని ప్రజలు వారిని గ్రామ సర్పంచులుగా కాకుండా పల్లె సేవకులుగా ఎన్నుకున్నారని గుర్తుంచుకోవాల న్నారు భారతీయ జనతా పార్టీ అడుగు జాడల్లో నడిచి నరేంద్ర మోడీ ఆశయాల మేరకు పల్లెల్లో పనిచేసి వచ్చే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పునాదులు వేయాలని ఆకాంక్షిస్తూ మరొక్కసారి ఆయా గ్రామాల ఓటర్ ధన్యవాదాలు తెలిపారు

## చారకొండ రజక సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్‌కు సన్మానం



**చారకొండ,సూర్య న్యూస్:** చారకొండ నూతన సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ నుండి మండలంలో అత్యధిక మెజార్టీతో రెండవసారిగా గెలుపొందిన చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్,ఉప సర్పంచ్ కేసరి మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ లను చారకొండ రజక సంఘం ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. రజక సంఘం నాయకులు నూతన సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ ఉప సర్పంచ్ కీసరి మల్లేష్ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు. సన్మానించిన వారిలో పగడాల యాదయ్య,పగడాల పాపయ్య,పగడల సురేష్ బాబు,పగడాల శంకర్,పగడాల జగదీష్,పగడాల లెనిన్, పగడాల నందం,పగడాల ఆంజనేయులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి నూతన సర్పంచ్ ఆర్థిక సాయం



**రేవల్లి సూర్యన్యూస్:** మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామానికి చెందిన ఈర్ల చంద్రయ్య అనే వ్యక్తి గురువారం మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ నూతన సర్పంచ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రయ్య మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆ కుటుంబం ఉన్న పేదరికాన్ని, ఆర్థిక పరిస్థితిని గమనించిన సర్పంచ్ అంతక్రియాలా కోసం గ్రామ పెద్దగా తన వంతు సామాజిక బాధ్యతగా రూ. 5,000 నగదును తక్షణ సాయంగా అందజేసి. అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డ్ మెంబర్లు రమేష్, రామకృష్ణ, పెద్ద రామకృష్ణ, రాములు, మాశయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవ నాగరికత అభివృద్ధికి వ్యవసాయమే పునాది

### - ప్రజలకు పథకాల మీద అవగహన అవసరం - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్
### - చట్టం ముందు అందరు సమానులె - అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** మానవ నాగరికత కు వ్యవసాయమే ఆధారమని పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మి పతి అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని భైరంకొండ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ.కే.లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ వ్యవసా యం అంటే ఆహారం, పశుగ్రాసం, నార, ఇంధనం కోసం మొక్కలను, జంతువులను పెంచడం, భూమిని సాగు చేయడంబీ ఇది మానవ నాగరికతకు మూలం, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, ఇందులో పంటలు పండించడం, పశుపోషణ, నీటి యాజమాన్యం, సాంకేతికత వినియోగం ముఖ్యమైన అంశాలు, ఆధునిక కాలంలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయనీ అన్నారు.నేలను దున్ని, విత్తనాలు వేసి, నీరు పోసి, సరైన పద్ధతిలో పంటలు పండించడం, పశువులను పెంచడం వంటి ప్రక్రియల ద్వారా ఆహార, ఆహారేతర ఉత్పత్తులను సేకరించడమే వ్యవసాయం లో ప్రధాన పాత్ర అని తెలిపారు. వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ఆహారం, ఆధునిక పద్ధతులు ,సేంద్రీయ, సహజ వ్యవసాయంగురించి, రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు.రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి అన్నారు. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. మట్టి ఆరోగ్యం కాపాడుకోవడం, పంటల దిగుబడి పెంచడంలో ప్రకృతి వ్యవసాయం ఎంతో సహాయపడుతుందన్నారు. సరైన మార్కెటింగ్ లేకపోవ డం, ధరల హెచ్చుతగ్గులు రైతులకు పెద్ద సమస్యలు. ప్రభుత్వ, ప్రైవేట్ సహకారం తో మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల న్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా గురించి తెలుసుకో వడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు. పాత పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చు కోవాలనీ సూచించారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయి. ప్రభుత్వ పథకాలైన ఫసల్ బీమా యోజన వంటివి రైతులకు అండగా నిలుస్తాయి, వాటి గురించి తెలుసుకోవా లన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు కచ్చితంగా కలిగి ఉండాలి. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిం దన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్ పీ.నాగిరెడ్డి అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పర లీగల్ వాలంటరీస్ గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే ఎన్నికలు ప్రశాంతం : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో నిర్వహించిన గ్రామపంచా యితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతి యుత వాతావరణంలో ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిశాయి అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, నారాయణపేట జిల్లా సిబ్బందితోపాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా అందరి సమన్వయంతో విడతల వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. అందరినీ ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 06 చెక్‌పోస్టుల్లో వాహనాలను క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో మరియు రహదారులపై ప్రత్యేక పోలీసు టీములతో విస్తృతంగా తనిఖీలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.4.62,500/- నగదు, 730 లీటర్ల విలువైన మద్యం దాని విలువ 4,11,685 రూపాయలు ఉంటుందని, ఇతర విలువైన వస్తువులు చీరలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, %ణాబా% రైస్ మొత్తం 10,54,000/- రూపాయల విలువ గల వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు, గుట్కాలు 86,039/- వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి ఎలక్షన్, మద్యంకి సంబంధించి 88 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 1162 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ సమతుల్యతలో నానో పార్టికల్స్ ముఖ్య భూమిక వహిస్తాయి

### - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగం సీనియర్ అధ్యపకురాలు డా నూర్జహాన్ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో రమేష్ అగ్రో-వేస్ట్ ఎక్స్‌ట్రాక్ట్స్ నుండి మోనో మరియు బైమెటాలిక్ నానోపార్టికల్స్ యొక్క బయోజెనిక్ సింథెసిస్: కాటలిటిక్ మరియు బయోమెడికల్ అప్లికేషన్ల కోసం అనే అంశం పై పిహెచ్డి వైవా-వోస్ ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ మురళధర్ రెడ్డి ఎక్సటర్నల్ ఎగ్జామినార్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. రమేష్ స్వస్థలం నర్సాయిపల్లి గ్రామం ఆయన తల్లిదండ్రులు ఉసెనమ్మ, రాములు -వ్యవసాయ ఆధారం. ఈయన నర్సాయపల్లి గ్రామంలో పదవ తరగతి పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో పూర్తి చేశారు. పీజీ ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పూర్తి చేశారు. నెట్ లో అర్హత సాధించడం ద్వారా పాలమూరు యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో 2021లో పిహెచ్డి అడ్మిషన్ పొందారు.ప్రస్తుతం జీడీసీ నర్సాపూర్‌లో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో నానో పార్టికల్స్ ముఖ్య భూమిక వహిస్తాయని, చేసిన పరిశోధన ఫలితాలు రైతాంగానికి ఉపయోగపడి రైతు దిగుబడిని పెంచే విధంగా ఉండాలని, పరిశ్రమల నుంచి వెలువడిన వ్యర్థపదార్థాలను శుద్ధి, నేల సారవంతం పెంచడం లో నానో పార్టికల్స్ ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు.రమేష్ చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్ ,గైడ్ డా నూర్జ హన్,ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి ,అధ్యాపకులు డాక్టర్ ప్రదీప్ ,డాక్టర్ రామ్మోహన్ ,డాక్టర్ రవికుమార్,డాక్టర్ సిద్ధిరాములు గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన ఎంబీబీఎస్ విద్యార్థి ఐశ్వర్య కు కొవ్వొత్తులతో నివాళి

**పాలమూరు సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి యంశాని ఐశ్వర్యకు సంతాపం తెలుపుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గురువారం సాయంత్రం తెలంగాణ చవరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. వైద్యం చేసి ప్రజల ప్రాణాలు కాపాడే వైద్య వృత్తిలోకి వచ్చి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



## డ్రైనేజీ వెడల్పు చేయాలని కమిషనర్‌కు బిజెపి వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీ వద్ద హైద్రాబాద్‌రోడ్‌లో ఉన్న డ్రైనేజీ నీ వెడల్పు చేసి ఇబ్బందులు తొలగించాలని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్ గురువారం మున్సిపల్ కమిషనర్ నర్సయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధాన డ్రైనేజీ వెడల్పు లేకపోవడం వల్ల చిన్న పైపులు ఉండడంతో వాటిలో ప్లాస్టిక్ కవర్లు, బాటి ళు పేరుకు పోయి మురుగు నీరు జామ్ అవుతుందనీ దాంతో కాలనీ లని మురికి కాలువలో నీరు నిలిచిపోయి దోమల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే డ్రైనేజీ కాలువను వెడల్పు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరారు.

## నారాయణపేట జిల్లా ఇంచార్జీ కలెక్టర్‌గా సంచిత్ గంగ్వర్



**నారాయణపేటటౌన్ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఫుల్ అడిషనల్ చార్జి కలెక్టర్ గా సంచిత్ గంగ్వర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృ ష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈనెల 17 నుంచి వచ్చే నెల 11 వరకు లాంగ్ లీవ్ పెట్టడంతో జిల్లా ఇంచార్జీ కలెక్టర్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతల ను స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ కు అప్పగిస్తూ సీ.ఎస్. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల జనవరి 11 వరకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా సంచిత్ గంగ్వర్ బాధ్య తలు నిర్వర్తించనున్నారు.

## క్రీడలతో బంగారు భవిష్యత్తు : అడిషనల్ ఎస్పీ రియాజ్



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు దక్కుతుందని నారాయణపేట అడిషనల్ ఎస్పీ రియాజ్ అన్నారు.గురువారం నారాయణపేట మినీ స్టేడియంలో కాకా వెంకట స్వామి మెమోరియల్ టి 20 క్రికెట్ పోటీల జట్టును ఎండిడి ఎ,ఎచ్ డి ఎ ఆధ్వర్యంలో జట్టు ఎంపికను అడిషనల్ ఎస్పీ రియాజ్ ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. కాకా టి20 క్రికెట్ పోటీలలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని అన్నారు. జట్టు ఎంపిక ఇంఛార్జి రమణ మాట్లాడుతు ఉమ్మడి పాలమూరు జట్టుకు ప్రతిభ చూపిన 15 మందిని ఎంపిక చేయడం జరిగిందని ఈ నెల 22న ఎంసి డిఎగ్రౌండ్‌లో పోటీలు జరుగుతాయని తెలిపారు. డివైఎస్ఓ వెంకటేష్,కోచ్‌లు అజయ్, ప్రవీణ్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉపసర్పంచ్‌ల ఎన్నిక



**వంగూరు సూర్య న్యూస్.** మండలంలో మిగిలిన ఏడు గ్రామపంచాయతీలలో ఉపసర్పంచ్‌ల ఎన్నిక గురువారం ఎన్నికల అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. 1) వంగూరు భాస్కర్ 12వ వార్డు.2) వెంకటాపూర్ కటి కర్ల వసంత మూడో వార్డు.3) అన్నారం దండగుల నారాయణ ఏడో వార్డు.4) కోనేటి పూర్ దేరంగుల తిరుపతమ్మ రెండో వార్డు.5) ఉల్లంపల్లి శనిగారి శైలజ రెండో వార్డు.6) తుమ్మలపల్లి గొడుగు రంజిత్ కుమార్ ఎనిమిదవ వార్డు. 7) కోనాపూర్ నూకం సంతోష ఎనిమిదవ వార్డు సభ్యులు ఉప సర్పంచులుగా ఎన్నుకోబడినారు. అందులో వంగూరు వెంకటాపూర్ గ్రామ పంచాయతీలలో తప్ప మిగతా వారంతా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# 100శాతం ఎఫ్డిఐని వెంటనే ఉపసంహరించాలి

### - ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ - హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్



**పాలమూరు సూర్య న్యూస్:** ఇన్సూరెన్స్ రంగంలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు వి.రాజేశ్వర్ అన్నారు. జీవిత భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 నుండి 100 శాతానికి పెంచడాన్ని నిరసిస్తూ గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్డిఐ (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల) వల్ల ఫారిన్ కంపెనీలే లాభపడతాయని దేశీయ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఉపయోగం ఉండదన్నారు. స్వదేశీ కంపెనీలు విదేశీ కంపెనీలకు తమ వాటా మొత్తాన్ని అమ్ముకొని ధారాదత్తమైపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.విదేశీ కంపెనీల ప్రాబల్యం పెరిగి పోతుందని,ఫలితంగా దేశ ప్రజల పొదుపుపై విదేశీ కంపెనీల ఆధిపత్యం పెరిగే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ పెట్టుబడికి తలొగ్గి నిర్ణయం తీసుకుందని విమర్శించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారుల అజమాయిషీ దేశంపై ప్రబలంగా పెరిగిపోతుందనడానికి ఇది నిదర్శనం అని ఆరోపించారు.బీమా సౌకర్యాన్ని అందివ్వాలంటే ప్రజల చేతిలో కొనుగోలు శక్తిని పెంచాలని, విదేశీ కంపెనీల పాలసీలవల్ల కాదని పాలకులు గుర్తించాలని సూచించారు. దేశ ప్రజల సొమ్ముకు భద్రతను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే 100% ఎఫ్డిఐ ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసిఈ యు బ్రాంచ్ కార్యదర్శి కరుణాకర్ గౌడ్, ఎ.డి.ఎంలు సుధీర్ బాబు, లక్ష్మణ్, బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి తిరుమల్ రావు, ఉద్యోగులు ప్రశాంత్,రోహిత్,సుధాకర్,ఇష్రత్ అలీ,ఖదీర్, ఏజెంట్లు రామాంజనేయులు, రాజశేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## మార్కెట్ లైన్ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజనం ఆలస్యం పై : పిడీఎస్‌యూ ఆగ్రహం



**నారాయణ టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్లను హైస్కూల్లో పీ డి ఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అక్కడున్న సమస్యలను పరిశీలించి మధ్యాహ్న భోజన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పి డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ మాట్లాడుతూ స్కూల్లో మధ్యాహ్న భోజనం లేట్ అవ్వడాన్ని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం టైం 12:30కాగా 12:45అవుతున్న కూడా అన్నం స్టావ్ పైన ఉండడన్ని తీవ్రంగా ఖండించారు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు విద్యారంగాన్ని బలోపితం చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ప్రభుత్వ స్కూళ్లలో ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్నట్టుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి అని అన్నారు. అంతేకాకుండా కనీసం గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు జిల్లా కేంద్రం చదువుకోవడం కోసం రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా సరిగా లేదని అన్నారు. అట్లాగే ఆర్టీ సి డిపో అధికారులు కనీస వారి బాధ్యతను కూడా సరిగా నిర్వర్తించడం లేదు అని వారు అన్నారు. ఇది ప్రభుత్వ లోపము లేక అధికారుల నిర్లక్ష్యంమో అర్థం కావట్లేదని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వదులుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్కూల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షంలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులతో కలిసి పి.డిఎస్ యూ ఆధ్వర్యంలో రోడ్ ఎక్కడానికైనా సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు మహిపాల్, సురేష్ తో పాటు స్కూల్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రవళికను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలి

### - మూసాపేట్ పోలీస్ స్టేషన్ ముందు కేవీపీఎస్, దళిత సంఘాల నిరసన



**పాలమూరు సూర్య న్యూస్:** మూసాపేట మండలం, వేముల గ్రామంలో బుధవారం రాత్రి దళిత మహిళా ప్రవళికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి,హత్య చేసిన, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కెవిపిఎస్, మాల మహానాడు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రవళికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ మూసాపేట ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్ ముందు కెవిపిఎస్, తెలంగాణ మాల మహానాడు నాయకులు మంగళవారం ధర్నా చేపట్టారు.తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య, కెవిపిఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజులు మాట్లాడుతూ మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న దళిత మహిళ ప్రవళికను ఆధిపత్య కులానికి చెందిన విష్ణు అతని , స్నేహితులు, రైతు వేదిక పక్కల ఉన్న పొదలోకి లాకెళ్లి అత్యాచారం చేసి హత్య చేశారని తెలిపారు. విష్ణు అతని ముగ్గురు స్నేహితులపైన హత్య కేసు, అత్యాచారం కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా పోస్టుమార్టం రిపోర్ట్ తర్వాత కేసు నమోదు చేస్తామని చెప్పడం, కేసును పక్కదారి పట్టించడమే, కాంగ్రెస్ నాయకులు వారి కార్యకర్తలను కాపాడడానికి, పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసు నమోదు కాకుండా చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్,ఎస్పీ, వేముల గ్రామాన్ని తక్షణమే సందర్శించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులందరిని 24 గంటల్లో వెంటనే అరెస్టు చేయాలని , లేకుంటే జిల్లావ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు. ధర్నాలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు డి వెంకట్ రాములు, తెలంగాణ మాల మహానాడు జిల్లా నాయకులు గోపాల్, బీఎస్పీ నాయకులు గంగాదర్, అడ్డాకుల కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు, మునిగల శెట్టి బాలరాజ్, ప్రసాద్, మూసాపేట మండల కార్యదర్శి కురుమూర్తి బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గరీబ్ నవాజ్ సర్కార్ 815వ ఉర్స్ సందర్భంగా డా. సి. లక్ష్మారెడ్డి నివాసం నుంచి ఘిలాఫ్ ముబారక్ రవాణా



**జడ్చర్ల సూర్య న్యూస్:** హజ్రత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ అజ్మేరీ (గరీబ్ నవాజ్ సర్కార్) 815వ ఉర్స్ షరీఫ్ సందర్భంగా మాజీ మంత్రి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నివాసం నుండి గురువారం భక్తిశ్రద్ధలతో ఘిలాఫ్ ముబారక్ను రవాణా చేశారు. ఘిలాఫ్ ముబారక్ రవాణాకు ముందు మహ్మద్ సుల్తాన్ చిష్తీ మర్జాయి గారు ప్రత్యేక దువా, ఫాతిహా పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శాంతి, ఐక్యత, సుఖసమృద్ధులు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ దానిష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టలమురళి, ముడా డైరెక్టర్ లు శ్రీకాంత్, ఇంతియాజ్ అబ్దుల్ ముకీత్, ఖ్వాజా ఇమ్తియాజ్, అజీర్నద్దీన్, అయూబ్, మహ్మూద్, తదితరులతో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు గరీబ్ నవాజ్ సర్కార్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత యువతిపై గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి : సిపిఎం

**పాలమూరు సూర్య న్యూస్:** మూసపేట మండలం వేముల గ్రామ మాల సామాజిక వర్గానికి చెందిన దళిత యువతి ప్రవళికపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములకు చెందిన ప్రవళికను అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు బలవంతంగా తీసుకెళ్లి రైతు వేదికలో రేప్ చేసి హత్య చేయడం అత్యంత దుర్మార్గమని, 22 ఏళ్ల యువతిని ఆధిపత్య కులాలకు చెందిన యువకులు ఎత్తుకెళ్లి దారుణంగా అత్యాచారం చేయడం సభ్యచెందిన యువకులు ఎత్తుకెళ్లి దారుణంగా అత్యాచారం చేయడం సభ్య తలదించు కోవాలని తెలిపారు. కలెక్టర్ ఎస్పీ తక్షణమే స్పందించాలని సంఘటనకు బాధితులైన వ్యక్తులను గుర్తించి హత్య అత్యాచారం ఎస్సీ ఎస్టీ అత్యాచారం చట్టం కింద కేసులు నమోదు చేసి ఫాస్ట్ ట్యాగ్ కోర్టు ద్వారా శిక్ష విధించాలని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఉపసర్పంచ్‌ల ఎన్నిక



**వంగూరు మేజర్‌న్యూస్.** మండలంలో మిగిలిన ఏడు గ్రామపంచాయతీలలో ఉపసర్పంచ్‌ల ఎన్నిక గురువారం ఎన్నికల అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. 1) వంగూరు భాస్కర్ 12వ వార్డు.2) వెంకటాపూర్ కటి కర్ల వసంత మూడో వార్డు.3) అన్నారం దండగుల నారాయణ ఏడో వార్డు.4) కోనేటి పూర్ దేరంగుల తిరుపతమ్మ రెండో వార్డు.5) ఉల్లంపల్లి శనిగారి శైలజ రెండో వార్డు.6) తుమ్మలపల్లి గౌడుగు రంజిత్ కుమార్ ఎనిమిదవ వార్డు 7) కోనాపూర్ నూకం సంతోష ఎనిమిదవ వార్డు సభ్యులు ఉప సర్పంచులుగా ఎన్నుకోబడినారు. అందులో వంగూరు వెంకటాపూర్ గ్రామ పంచాయతీలలో తప్ప మిగతా వారంతా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య

**లింగాల, సూర్య:** మండలకేంద్రమైన లింగాల మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపర్చిన పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య (బుడ్డయ్య) ఎన్నికయ్యారు. మూడవ విడత పంచాయితీ ఎన్నికలలో భాగంగా బుధవారం రాత్రి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో 30 ఓట్ల తో బిఆర్ఎస్ అభ్యర్థి కంప మంగబాయి పై కాంగ్రెస్ మద్దత్తు ఇచ్చిన అభ్యర్థురాలు పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య ( బుడ్డయ్య) విజయం సాధించారు. లింగాల మేజర్ గ్రామపంచాయితిలో 6306ఓట్లకు గాను 4422 ఓట్లు(70.1 శాతం) పోలయ్యాయి.



అందులో పురుషులు 3042 కు గాను 2223 (73.1శాతం), మహిళలు 3264 కు గాను 2199 (67.4 శాతం) పోలయ్య యి. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన పూజారి ఈశ్వరమ్మ 1804 ఓట్లు, బి ఆర్ ఎస్ మద్దతుతో పోటీ చేసిన కంప మంగాభాయి 1774 ఓట్లు వచ్చాయి. బిజెపి బలపరిచిన సరిత శంకర్ నాయక్ 666, స్వతంత్ర అభ్యర్థురాలు అనురాధ వెంకటగిరి 170 ఓట్లు వచ్చాయి.

## అభివృద్ధిని చూసి బిజెపినీ ఆదరించారు

### - బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ
### - ఉట్కూర్ సర్పంచ్‌కు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఉట్కూర్ మండల కేంద్రం పంచాయితీ నీ బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన ఎం.రేణుకభరత్ ను గురువారం రాష్ట్ర బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ ,జ్జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు,జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మదన్, నామాజీ,ఓబీసీ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,ఎస్సీ మెర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే పల్లెల్లో ప్రగతి జరుగుతుందనీ నారాయణపేట జిల్లా లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి మునుపెన్నడూ లేనివిధంగా 49 మంది సర్పంచులను,2వందలకు పైగా వార్డు సభ్యులను గెలిపించారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దివాళా తీసిందని గ్రామాలకు నయా పైసా నిధులు ఇచ్చే అవకాశం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం, ప్రధాని ఆవాస్ యోజన,ప్రధాన మంత్రి సడక్ యోజన, గ్రామీణ ఉపాధి హామీ పథకం,ఇంటింటికీ మెరుగు దొడ్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్, స్వేచ్ఛ భారత్ పథకాల ద్వారానే పల్లెల్లో ప్రగతి జరుగుతుందనీ అన్నారు. ప్రజలు బిజెపి పై నమ్మకంతో బిజెపి అభ్యర్థులను ఆదరించారని అన్నారు.ఈ ప్రగతి కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో బిజెపి మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఉప్పునుంతల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు

### - మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ ఆధిపత్యం - కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన మండలం ఓటర్లు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మొత్తం 27 గ్రామపంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ పార్టీ కొన్ని గ్రామాల్లో విజయం సాధించింది. ఒక గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా దక్కింది.ఉప్పునుంతల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి చింతగల్ల శ్రీనివాసులు 1188 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. దాసర్ల పల్లిలో బోధనంపల్లి రమేష్ రెడ్డి (కాంగ్రెస్) 59 ఓట్ల తేడాతో విజయం సాధించగా, మామిళ్ళపల్లిలో మొకురాల మోహన్ గౌడ్ కేవలం ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలిచారు.లక్ష్మాపూర్, పెద్దాపూర్, మొల్గర, జప్తి సదగోడు, మర్రిపల్లి, వేల్టూర్, లత్తిపూర్, పూర్యానాయక్ తండా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. లక్ష్మాపూర్‌లో గోపాల్, పెద్దాపూర్‌లో వంగ సాయిబాబు, మొల్గరలో శ్రీపురం సులోచనమ్మ, జప్తి సదగోడులో బింపాకుల గెలవమ్మ గెలుపొందారు.తిరుమలపూర్‌లో బరిగేల శ్రీకాంత్, ఉప్పర్‌పల్లిలో బొజ్జ గీతా రెడ్డి, కొరటికల్‌లో ఆర్కపల్లి జగదాంబ, గువ్వలోనిపల్లిలో పానుగంటి శ్రీదేవి, అయ్యవారిపల్లిలో జిల్లెళ్ళ జగత్ రెడ్డి, పెనిమిల్లలో మేడసాని శ్రీలత, రాయి చెడులో తోళ్ళ లలిత, సీబీ తండాలో రామావత్ జ్యోతి, దేవదారికుంటలో మునావత్ మంగమ్మ, ఈరత్వానిపల్లిలో కేతవత్ చిట్టి, కంసానిపల్లిలో చీమర్ల లలిత, కంసానిపల్లి తండాలో వాల్య నాయక్, పిరత్వానిపల్లిలో విరోజు సుప్రియ, తాడూర్‌లో ఎల్లికంటి అలివేలమ్మ, తిప్పాపూర్‌లో మహేష్ సింగ్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు.సూర్యనాయక్ తండా గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థి మునావత్ నారాయణకు దక్కింది.ఈ ఫలితాలతో ఉప్పునుంతల మండలంలో కాంగ్రెస్ పార్టీ పట్టు మరింత బలపడినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# అధికార పార్టీ అశాంతికి ఆజ్యం పోస్తుంది

### - బిజెపి కార్యాలయం ముట్టడి కాంగ్రెస్ పార్టీ అనైతికం - బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణ



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీలపై నమోదైన హెరాల్డ్ కేసు ఢిల్లీ హైకోర్టు కొట్టేసినంత మాత్రాన వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఎమ్మెల్యేతో పాటు.. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు. చిన్నరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డిలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ముట్టడించడం ఎంతవరకు సమంజసం అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత గల ప్రభుత్వమే ఈ విధంగా కార్యాలయాలపై ముట్టడించడం నిరసన తెలపడం రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసు న్యాయస్థానంలో కొట్టివేస్తే కాంగ్రెస్ పార్టీ ఎందుకు బిజెపి కార్యాలయాల ముందు ఎందుకు నిరసన తెలుపుతుందని దానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం తగదు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు సూర్య న్యూస్:** కూలీలకు పని కల్పించే బాధ్యతనుండి తప్పుకుంటూ, కాంట్రాక్టర్లు భూషములకు మేలు చేసేలా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం తగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు విమర్శించారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజుగార్ అండ్ అవిజాక్ మిషన్ గ్రామీణ బిల్లు కాపీలను జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా తీసుకొచ్చిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, 100 రోజుల నుండి 125 రోజుల పని ధినాలకు పెంచుతున్నాం అంటూనే కేంద్ర ప్రభుత్వ అరవై శాతం రాష్ట్ర ప్రభుత్వం నలబయ్ శాతం నిధులు ఇవ్వాలని ప్రతిపాదించడం, ఉపాధి హామీ పథకం నుండి కేంద్రం తప్పుకోవడమే అన్నారు. ఇప్పటికే సకాలంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం వలన గత ఏడాది చేసిన పనికి వేతనాలు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్లో ఉపాధి హామీ పనిని పెట్టకుండా ఎత్తివేసిందని డిజిటలైజేషన్, కేవైసీ అప్డేట్, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్, ఉపాధి జాబ్ కార్డు లింక్ పేరుతో బిజెపి అధికారంలో లేని రాష్ట్రాలలో లక్షలాది మంది జాబ్ కార్డులను తొలగించిందని ఆరోపించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రజా పోరాటాలతో ఉపాధి హామీ పథకాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే. గోపాల్ కురుమూర్తి, మోహన్, చంద్రకాంత్,రాజ్ కుమార్, ప్రశాంత్, హనుమంతు సిఐటియు నాయకులు కమర్ అలీ,గాలన్న,రాములు, ఆదివిష్ణు, తిరుమలయ్య, భాను ప్రసాద్,జహంగీర్ పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు చంద్ర మౌళి కన్నుమూత

### - 19న పెద్దదర్పల్లిలో అంత్య క్రియలు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు అశ్విని చంద్ర మౌళి ( 73) గురువారం కన్ను మూశారు. హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామానికి చెందిన చంద్రమౌళి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై మహబూబ్ నగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పెద్దదర్పల్లి లోని ఆయన నివాస గృహంలో కన్ను మూశారు. చంద్ర మౌళి కి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మహబూబ్ నగర్ పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సంఘం పటిష్టతకు, సంఘీయుల సంక్షేమానికి విశేష కృషి చేశారు. కాగా వృత్తి పరంగా పెద్దదర్పల్లి గ్రామ ప్రజలకు తనదైన శైలి లో సేవలందించారు. అందరి తలలో నాలుకగా ఉన్న చంద్ర మౌళి మరణ వార్త తెలుసుకున్న బంధు మిత్రులు, గ్రామ ప్రజలు, నాయీ బ్రాహ్మణ సంఘీయు ఒక్క సారిగా తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యుల కు మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరారు. కాగా చంద్రమౌళి భౌతిక కాయానికి ఈ నెల 19న ఉదయం 11.30 గంటలకు హన్వాడ మండలం పెద్ద దర్పల్లి లో అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంచాయితీలు నిర్వీర్యం

- ప్రజలు ఓటు ద్వారా రేవంత్ రెడ్డి అహంకారానికి గుణపాఠం చెప్పారు
- గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్న ప్రజలు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** సకాలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేక పోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత పాలనకు నిదర్శనమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యనించారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల, గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని.. ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని కానీ, ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారని ఆరోపించారు.స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండాను ప్రజలు గుండెలకు హత్తుకున్నారని, దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్ఫుటం అయిందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని, అందుకే బిఆర్ఎస్ విజయ దుందుభి మోగించింది అని అన్నారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు, ప్రలోభాలు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. బిఆర్ఎస్ ఎక్కడుంది? పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టులాంటుందని, మరీ ముఖ్యంగా రేవంత్ అహంకారానికి గుణపాఠం అని అన్నారు. ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు, కృషి చేసిన కార్యకర్తలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## కలిసి వచ్చే సర్పంచులకు గ్రామాల అభివృద్ధికి సహకరిస్తా

- ఓడిన సర్పంచ్లకు ఎంపీటీసీ సీటు
- కొత్త సర్పంచులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల సూర్య న్యూస్:** గెలిచిన సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో 188 సర్పంచ్ స్థానాలకు గాను 108 సర్పంచులు కాంగ్రెస్ మద్దతు దారులు గెలుపొందడం అభినందనీయం అన్నారు. కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులుగా ఉండి గెలుపొందిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి తనతో కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నారని, కొందరు కలిసి వచ్చారని తెలిపారు. తనతో కలిసి నడిచే ఏ సర్పంచికైనా గ్రామాల అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ మద్దతు ధరలు గెలిచిన గ్రామాల్లో సర్పంచులకు ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద (ఎస్ డి ఎఫ్) వచ్చిన రూ.5 కోట్ల నిధులను గ్రామాల అభివృద్ధికి ఇస్తానని ఆయన అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇల్లు గాని, డబల్ బెడ్ రూమ్‌లు కానీ, ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారులకు పారదర్శకంగా ఇస్తామని అన్నారు. ఇప్పటివరకు ఇవ్వకుండా ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మార్చిలోగా నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.

## దేవరకద్ర గ్రామాల నూతన సర్పంచులకు ఉప సర్పంచ్లకు కాంగ్రెస్ పార్టీ తరపునుండి కృతజ్ఞతలు

- జీకేఆర్ ఫౌండేషన్ కోన రాజశేఖర్



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లకు జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కోన రాజశేఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన ప్రతినిధులు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన ఆకాంక్షించారు. విజయం సాధించిన ప్రతి సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్‌కు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. దేవరకద్ర మండల అభివృద్ధికి వారి సేవలు దోహదపడాలని, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆయన అన్నారు.

## రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

- పార్టీలు మారెందుకు ఎవరు సిద్ధంగా లేరు
- కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు
- నిన్నటి ఎన్నికలే నిదర్శనం
- గెలిచిన ప్రతి సర్పంచి, కార్యకర్తలకు అండగా ఉంటాం
- మాజీ మంత్రి, బారాస జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి





**జడ్చర్ల సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బారాస మద్దతు దారుల సర్పంచులు అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధించడం అభినందనీయమని మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు చెర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని ఆయన నివాసంలో సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుంది అనడానికి నిన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనం అని అన్నారు. దాదాపు 40 శాతానికి పైగా బారాస మద్దతుదారులు సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందడం అభినందనీయమ న్నారు. గతంలో సర్పంచ్ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వంలో కాంగ్రెస్ మద్దతుదారులు నాలుగు శాతం కూడా గెలుచుకోలేకపోయారు. ఇప్పుడు 40% పైగా సర్పంచులు గెలుపొందడం ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందనడానికి నిదర్శనం అని అన్నారు. కెసిఆర్ ఆయంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు పుష్కలంగా గ్రామాలకు ఇచ్చి ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయకుండా విఫలమైందని అన్నారు. నిన్నటి ఎన్నికల్లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులు బారాస మద్దతు ధరలు అని, గెలిచిన సర్పంచులను భయభ్రాంతులకు గురిచేసి నిధులు ఇవ్వము, అభివృద్ధికి సహకరించము అని పార్టీ మార్చుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. గెలిచిన ఏ అభ్యర్థి కూడా పార్టీలు మారడానికి సిద్ధంగా లేరని, ఏ కార్యకర్త, సర్పంచులు కూడా ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఉండాలని, ఏ ఇబ్బంది కలిగినా అన్ని విధాల అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది, రామరాజ్యం వస్తుంది అందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి







**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండల పరిధిలోని ధమగ్నాపూర్ గ్రామములో గురువారం ఫర్దిపూర్ గ్రామానికి చెందిన కమలన్న ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో ప్రమాద బీమా కింద గతంలో రూ 4లక్షల 50 వేల రూపాయల చెక్ ను, ప్రస్తుతం రూ 50 వేల రూపాయల చెక్కును కమలన్న సతీమణి పుష్ప కు దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో పెద్ద గొల్ల చెంద్రన్న ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో ప్రమాద బీమా కింద రూ 50 వేల రూపాయల చెక్కును, విద్యుత్ అధికారుల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జియంఆర్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ షాక్ తో మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాద భీమా పథకం ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ముచ్చింతల ఫర్ది పూర్ పూర్ స్థానిక సర్పంచ్ లు, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి శివకుమార్ మండలాల విద్యుత్ అధికారులు సురేష్ బాబు భగవంతు కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రామేశ్వర్ రెడ్డి మైపాల్ రెడ్డి బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సర్పంచులకు సన్మానం

- అభినందనలు తెలిపిన మంత్రి



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయంత్రం శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ నందు మండల పరిధిలోని గ్రామాలలో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు ఉపసర్పదలకు వార్డు మెంబర్లకు రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సన్మానించారు. ఎవరు గర్వానికి పోకూడదని గర్వం వస్తే మతనం ప్రారంభమవుతుందని సూచించారు. గెలుపుకు ప్రధానంగా కార్యకర్తలు తన అనుచరులు అనే విషయం మర్చిపోకూడదని సూచించారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తాను కూడా గ్రామ సర్పంచ్ నుండి ఎంపిటిసి జడ్పిటిసిగా ఎమ్మెల్యేగా నేడు మంత్రిగా పంచలంచేలుగా ఎదిగినట్లు తెలిపారు. ఆత్మకూరు అభివృద్ధికి నా కృషి చేస్తానని తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు ఉపసంపత్తులు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, నియోజకవర్గ నాయకులు తులసిరాజు జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, సర్పంచ్ ల ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757